RNI-TELTEL/2017/72695

27 జూన్ 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్
సంపుటి : 6, సంచిక :112
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఆకాశాన్నంటుతున్న టమాటా ధరలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కరీంనగర్ జిల్లాలో టమాటా ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో టమాట రూ.100కి విక్రయిస్తున్నారు. ఆదివారం టమాట విక్రయిస్తున్న కిలో రూ.80 నుంచి ఒక్కరోజులోనే రూ.20 పెరిగింది. సాధారణంగా టమాటా కిలో రూ.20 నుంచి రూ.40 వరకు విక్రయిస్తారు. గత వారం రోజులుగా క్రమేణా ధర పెరుగుతుండడంతో గత వారం రూ.50కి చేరిన ధర ప్రస్తుతం రూ.100కి చేరింది. స్థానికంగా పంటలు లేకపోవడమే టమాటా ధర పెరగడానికి ప్రధాన కారణం. జిల్లాలో మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన వడగళ్ల వానలు, అకాల వర్షాల కారణంగా కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. అనంతరం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో కూరగాయల దిగుబడి తగ్గింది. రాష్ట్రంలో పంట లేకపోవడంతో వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, మదనపల్లె, మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌ల నుంచి తీసుకెళ్తుండటంతో ధరలు పెరుగుతున్నాయి. మరోవైపు పచ్చిమిర్చి ధర కూడా పెరిగింది. సాధారణంగా కిలో రూ.40 నుంచి రూ.60 వరకు లభించే పచ్చిమిర్చి ఇప్పుడు

వివరాలు 2లో..

## తెలంగాణలో మేమూ ప్రత్యామ్నాయమే

### వచ్చే ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పోటీ చేస్తామన్న ఒవైసీ

### ఏ పార్టీతో ముందుకెళ్లాలనేది ఆలోచిస్తామని వెల్లడి

### ముస్లింలకూ ముస్లిం బంధు ఇవ్వాలని డిమాండ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో మెజార్టీ స్థానాల్లో పోటీ చేస్తామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో తాము కూడా ప్రత్యామ్నాయమేనని అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ ఫిర్యాదుతో అరెస్టయిన మజ్లిస్ నేతలను ఈ రోజు నిజామాబాద్ జిల్లా జైలులో ఆయన కలిశారు. అక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో మెజార్టీ స్థానాల్లో పోటీ చేస్తాం. ఎక్కడెక్కడ పోటీ చేస్తామనేది ఎన్నికల ముందు జాబితాను ప్రకటిస్తాం.

వివరాలు 2లో..

## ముహూర్తం జులై 2

### పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ లో చేరిక రంగం సిద్ధం



- ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలను కలిసిన పొంగులేటి, జూపల్లి
- రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరతామన్న పొంగులేటి
- జులై 2న ఖమ్మంలో రాహుల్ సభ
- కాంగ్రెస్ ను గెలిపించి తెలంగాణ ప్రజలు సోనియా రుణం తీర్చుకోవాలి: జూపల్లి
- వచ్చే నెల 14 కానీ, 16 కానీ కాంగ్రెస్ లో చేరనున్న జూపల్లి
- ఢిల్లీలో ఖర్గే, రాహుల్ గాంధీలను కలిసిన జూపల్లి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. జులై 2న ఖమ్మంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ జరగనుంది. ఈ సభలో పొంగులేటి... రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఇవాళ ఢిల్లీలో పొంగులేటి కాంగ్రెస్ నేతలతో భేటీలు జరుపుతూ బిజీగా గడిపారు. పార్టీలో చేరికపై రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. అనంతరం

వివరాలు 2లో..

## ఆ నినాదంతో ముందుకెళ్లండి

### తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ

- రాహుల్ తో సమావేశమైన 35 మంది నేతలు
- గతంలో పార్టీని వదిలి వెళ్లినవారు తిరిగి వస్తుండటం ఆనందంగా ఉందన్న రాహుల్
- తెలంగాణలో ఘర్ వాపసీ కార్యక్రమం జరుగుతోందని వ్యాఖ్య
- తెలంగాణలో కాంగ్రెస్ లో చేరుతున్న 35 మందితో జాబితా విడుదల చేసిన ఏఐసీసీ
- 35 మందితో కూడిన జాబితా రాహుల్ కు అందజేత
- జాబితాలో తొలి పేరు జూపల్లి కృష్ణారావు
- 15వ పేరు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వివరాలు 2లో..

## నడ్డా అడ్డమైన మాటలు మాట్లాడారు..

- కేసీఆర్‌ను ఎందుకు జైలులో పెడతారో నడ్డా చెప్పాలన్న కేటీఆర్
- మాట్లాడడానికి ఓ హద్దు అదుపు ఉండాలని వ్యాఖ్య
- అవినీతి గురించి రేవంత్ మాట్లాడితే పులి శాకాహారం గురించి మాట్లాడినట్లేనని ఎద్దేవా



వివరాలు 2లో..

## తుపాన్ మొదలైంది

### తెలంగాణలో కాంగ్రెస్ కప్పు కొడుతుంది: బండ్ల గణేశ్

- భట్టి లాంటి నాయకుడికి మద్దతు తెలపడం అదృష్టంగా భావిస్తున్నానన్న బండ్ల గణేశ్
- తెలంగాణలో 150 రోజుల్లో తమ ప్రభుత్వం వస్తుందని వ్యాఖ్య
- ఢిల్లీలో కూడా జెండా ఎగురవేస్తామని ధీమా

వివరాలు 2లో..



## మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు వచ్చినా రాజకీయాల నుంచి తప్పుకుంటా

### కాంగ్రెస్ నేత మాణిక్‌రావు సవాల్



- మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదన్న మాణిక్‌రావు ఠాక్రే
- మహారాష్ట్రలో కేసీఆర్ టూర్‌తో ఒరిగేదేమీ లేదని వ్యాఖ్య
- బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్‌గా మారిందని కామెంట్

వివరాలు 2లో..

## త్వరలో డబుల్ ఇంజిన్ సర్కార్ మాయం

### బీజేపీ దేశాన్ని అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తోందని విమర్శ

### తాము బీజేపీ వ్యతిరేక మహా కూటమిని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

### ఓటర్లను భయపెడుతున్నారని ఆరోపణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ దేశాన్ని అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తోందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ అంటోందని, కానీ త్వరలో ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ మాయమవు తుందన్నారు. బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో మొదటి ఇంజిన్ కోల్పోతారని, 2024 లోక్ సభ ఎన్నికల్లో ఇక్కడ రెండో ఇంజిన్ కూడా కోల్పోతారని విమర్శించారు. తాము బీజేపీ వ్యతిరేక మహా కూటమిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అది త్వరలో సాకారమవుతుందన్నారు. కాషాయ శిబిరం ఆదేశానుసారం రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతాల్లోని ఓటర్లను బీఎస్ఎఫ్ భయపెడుతోందని మమత ఆరోపించారు.

వివరాలు 2లో..

## భారత సైన్యం, అత్యున్నత విద్యాసంస్థలను టార్గెట్ చేసిన పాకిస్థాన్ హ్యాకర్లు


- రక్షణ శాఖతో పాటు ఐఐటీలు, ఎన్ఐటీలపై సైబర్ దాడులు
- బిజినెస్ స్కూళ్లను కూడా వదలని పాక్ హ్యాకర్లు
- కీలక సమాచారంపై కన్నేసిన ట్రాన్స్ పరెంట్ ట్రైబ్, సైడ్ కాపీ గ్రూపులు



వివరాలు 2లో..

## మరో ఐదు వందే భారత్ రైళ్లకు జెండా ఊపనున్న ప్రధాని మోదీ

- భారత్ లో పెరుగుతున్న వందే భారత్ రైళ్ల సంఖ్య
- ఇప్పటికే పలు మార్గాల్లో సెమీ హైస్పీడ్ రైళ్లు
- ఈ నెల 27న కొత్త వందే భారత్ రైళ్లకు ప్రారంభోత్సవం



వివరాలు 2లో..

# పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ లో చేరిక రంగం సిద్ధం

- మొదటి పేజి తరువాయి
పొంగులేటి మీడియాతో మాట్లాడారు. తాను పదవి కోసమే అయితే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లబోనని, అవినీతి బీఆర్ఎస్ ను గద్దె దింపేందుకే కాంగ్రెస్ పార్టీలోకి వెళుతున్నామని స్పష్టం చేశారు. "కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో లేదు, దేశంలో అధికారంలో లేదు... కాంగ్రెస్ లోకి వెళితే నాకు ఇబ్బందులు ఉంటాయని తెలుసు. ఆల్రెడీ సమస్యలు మొదలయ్యాయి కూడా. అయినా కూడా, ప్రజల కోసం, ప్రజల మనోభావాల కోసం... ఏ కాంగ్రెస్ పార్టీ అయితే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందో... ఆ పార్టీకి తెలంగాణ బిడ్డల రుణాన్ని తీర్చడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాం. తెలంగాణ బిడ్డలు కోరుకున్నది ఇంకా నెరవేరలేదు. ప్రజలు, యువత ఏం కోరుకుంటున్నారో పరిశీలించాం. తెలంగాణ బిడ్డలు ఆత్మగౌరవం కోల్పోయారు. తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని అనుకున్నారు. నాకు పదవులు అక్కర్లేదు, పదవుల కంటే ఆత్మాభిమానమే ముఖ్యం. నేను రాష్ట్రంలోని పరిస్థితులపై సర్వే చేయించాను. ప్రభుత్వ వ్యతిరేక ఓటు అంతా ఒకవైపే కేంద్రీకృతమై ఉంది. ఓ దశలో కొత్తగా ప్రాంతీయ పార్టీ పెట్టాలన్న ఆలోచన కూడా వచ్చింది. రాజకీయ పార్టీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ కూడా జరిపించాను. కొత్త పార్టీతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలదని భావించాను. అయితే కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. అదే సమయంలో తెలంగాణలో బీజేపీ పరిస్థితి దిగజారుతోంది. ఈ నేపథ్యంలోనే, కాంగ్రెస్ వైపు అడుగులు వేశాను. జులై 2న రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాను" అని పొంగులేటి వెల్లడించారు.

కేసీఆర్ వి ఆచరణకు సాధ్యం కాని హామీలని విమర్శించారు. మాయమాటలు చెప్పడంలో కేసీఆర్ సిద్ధహస్తుడు... ఆ విధంగా మాయమాటలు చెప్పలేకే గతంలో కాంగ్రెస్ ఓటమి పాలైందని పొంగులేటి అభిప్రాయపడ్డారు. ఎన్నికలు వచ్చాయంటే కేసీఆర్ కొత్త స్కీములు తెరపైకి తెస్తారని, మూడోసారి కూడా గారడీ మాటలతో సీఎం కావాలని కేసీఆర్ అనుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బహిష్కృత నేత జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైంది. ఇవాళ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి జూపల్లి ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలను కలిశారు. రాహుల్ గాంధీని కలిసి పార్టీలో చేరికపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యం పాతాళానికి పడిపోయిందని, అవినీతి ఆకాశానికి ఎగసిందని అన్నారు. అన్నీ అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి, ఎన్నికల్లో గెలిచాక వాటిని అమలు చేయలేక మళ్లీ కొత్త స్కీములు తెస్తున్నారని, ఇంతకంటే దుర్మార్గమైన పాలన ఇంకెక్కడా ఉండదని పేర్కొన్నారు. కేసీఆర్ వంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉంటారని తెలిస్తే, అంబేద్కర్ ఇంకా కొన్ని కొత్త అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచేవారని జూపల్లి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుక ఉండరాదని, అసలు ప్రతిపక్షమే ఉండకూడదంటూ సీఎం కేసీఆర్ వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ను ఇది అవమానించడమేనని అన్నారు.

ఇప్పుడు మరో నాలుగు నెలల్లో ఎన్నికలు ఉండడంతో నూతన సచివాలయం, అంబేద్కర్ విగ్రహం అంటూ ప్రజలను మభ్యపెడుతున్నాడని విమర్శించారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా... ప్రజలకు చెందిన ఖజానాలోని వందల కోట్ల నిధులను దుర్వినియోగం చేస్తున్నాడని జూపల్లి మండిపడ్డారు. భారతదేశ చరిత్రలోనే ప్రభుత్వ నిధులతో ప్రకటనలు ఇచ్చుకుంటూ ప్రజలను ఇంతగా మోసపుచ్చడం ఎక్కడా లేదని అన్నారు. "అవినీతి, కుటుంబ పరిపాలన, ప్రజాస్వామ్యాన్ని కాలరాయడం, బోగస్ మాటలు... ఇవన్నీ చూశాక చాలా పొరపాటు చేశామని అనిపించింది. కేసీఆర్ ప్రభుత్వ పాలన చూస్తుంటే గత ప్రభుత్వాలు పాలించినంత స్థాయిలో కూడా లేదు. ఎక్కడ చూసినా రకరకాల స్కీములు... వాటి వెనుక తోడే కొద్దీ అవినీతి బయటికి వస్తోంది. కాబట్టి ఈ ప్రభుత్వం మూడోసారి పరిపాలించే నైతిక అర్హత కోల్పోయిందని భావిస్తున్నాం. ఇప్పుడే నియంత పోకడలు కనిపిస్తున్నాయి... మళ్లీ అధికారంలోకి వస్తే మంత్రులను, ఎమ్మెల్యేలను కనీసం మనుషులుగా గౌరవిస్తారని మేం అనుకోవడంలేదు. అందుకే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాకూడదు. నాడు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ప్రమాదంలో పడినా కానీ సోనియా గాంధీ ఎంతో రిస్క్ తీసుకుని తెలంగాణ ఇచ్చారు. ఉద్యమ పార్టీ అన్న అభిప్రాయంతో తెలంగాణ ప్రజలు కేసీఆర్ పార్టీని గెలిపించారు. ఇప్పుడీ పరిపాలన చూశాక రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి పరిస్థితి అర్థమైంది. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉంది... అది మా బాధ్యత కూడా. ఇలాంటి పరిస్థితుల్లో, ఇకనైనా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం ఇవ్వకపోతే ఆ దేవుడు కూడా క్షమించడు. ఇది ప్రజలకైనా, ప్రజా ప్రతినిధులకైనా వర్తిస్తుంది. ఈ కారణాల వల్లే మేం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాం.

పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వారం కిందటే మమ్మల్ని కలిశారు. ఇవాళ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశాం. కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడి మహబూబ్ నగర్ లో సభ ఏర్పాటు చేస్తాం. వచ్చే నెల 14 కానీ, 16 కానీ కాంగ్రెస్ లో చేరతాను" అని జూపల్లి వివరింఆరు.

# ఆ నినాదంతో ముందుకెళ్లండి

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలతో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం భేటీ అయ్యారు. ఖమ్మం, మహబూబ్ నగర్, నిజామాబాద్ కు చెందిన దాదాపు 35 మంది నేతలు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలను కలిశారు. గతంలో పార్టీని వదిలి వెళ్లినవారు తిరిగి వస్తుండటం ఆనందంగా ఉందని రాహుల్ అన్నట్లు చెప్పారు. తెలంగాణలో ఘర్ వాపసీ కార్యక్రమం జరుగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, అందుకు పార్టీ నేతలు అందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కేసీఆర్ హఠావో... తెలంగాణ బచావో అనే నినాదంతో తెలంగాణ ఎన్నికలకు వెళ్లాలని నేతలకు రాహుల్ సూచించారని చెబుతున్నారు. రాహుల్ గాంధీని కలిసిన వారిలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, జానారెడ్డి, మధుయాష్కీ ఉన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ లో చేరాలనుకుంటున్న జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, గుర్నాథ్ రెడ్డి ఉన్నారు. జులై 2న ఖమ్మంలో భారీ బహిరంగ సభను నిర్వహించి, ఈ సందర్భంగా కాంగ్రెస్ లో చేరాలని నేతలు భావిస్తున్నారు. తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటోంది. పార్టీలో చేరుతున్న నేతలతో కళకళలాడుతోంది. కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో రాష్ట్ర పార్టీలో జోష్ కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో పార్టీలో చేరికలు భారీగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ లో చేరబోతున్న 35 మంది నేతలతో కూడిన లిస్ట్ ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి చేరింది. ఈ జాబితాను ఏఐసీసీ విడుదల చేసింది. జాబితాలో తొలి పేరు జూపల్లి కృష్ణారావుది కాగా... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేరు 15వ స్థానంలో ఉంది. మరోవైపు రాహుల్, ఖర్గేలతో పొంగులేటి, జూపల్లి భేటీ ముగిసింది.

## మహారాష్ట్రలో బీఆర్ఎస్కు ఒక్క సీటు వచ్చినా రాజకీయాల నుంచి తప్పుకుంటా

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్కు రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జ్ మాణిక్రావు ఠాక్రే సవాల్ విసిరారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్కు ఒక్క సీటు కూడా రాదని, ఒక్క సీటు వచ్చినా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని చాలెంజ్ చేశారు. మహారాష్ట్రలో కేసీఆర్ టూర్తో ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు.

సోమవారం ప్రగతి భవన్ నుంచి రోడ్డు మార్గాన రెండు ప్రత్యేక బస్సులు, 600 కార్లతో కూడిన భారీ కాన్వాయ్తో మహారాష్ట్రకు కేసీఆర్ బయల్దేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాణిక్రావు ఠాక్రే స్పందిస్తూ.. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్గా మారిందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్తో కాంగ్రెస్ పొత్తు ఉండదని స్పష్టం చేశారు.

తెలంగాణలో దోచుకున్న సొమ్మును మహారాష్ట్రలో కేసీఆర్ ఖర్చు పెడుతున్నారని దుయ్యబట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ను ఓడించేందుకు కేసీఆర్ డబ్బులు పంపారని ఆరోపించారు. తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో మేమూ ప్రత్యామ్నాయమే

- మొదటి పేజి తరువాయి
బోధన్లో పోటీ చేస్తాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్కు తగిన బుద్ధి చెబుతాం" అని హెచ్చరించారు. అరెస్ట్ అయిన ఎంఐఎం నేతలు.. ఎమ్మెల్సీ కవిత.. షకీల్ గెలుపు కోసం పనిచేశారని చెప్పారు. తెలంగాణలో ముస్లింలకు కూడా ముస్లిం బంధు ఇవ్వాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ముస్లింలలో పేద ప్రజలు ఎక్కువగానే ఉన్నారని చెప్పారు. గతంలో సీఎం కేసీఆర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లామని, కానీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.

"ఎంఐఎం బలపడటం కోసం పనిచేస్తాం. ఏ పార్టీతో మద్దతు తీసుకోవాలి.. ఏ పార్టీతో ముందుకెళ్లాలనేది ఆలోచిస్తాం. పాట్నా మీటింగ్కు ప్రతిపక్ష పార్టీలు నన్ను పిలవలేదు. తెలంగాణలో మేం కూడా ప్రత్యామ్నాయమే. తెలంగాణలో గెలుపోటములను ప్రజలు నిర్ణయిస్తారు" అని అన్నారు.

## ఆకాశాన్నంటుతున్న టమాటా ధరలు

- మొదటి పేజి తరువాయి
కిలో రూ.120కి విక్రయిస్తున్నారు. ఎం మహేష్ అనే ప్రైవేట్ ఉద్యోగి మాట్లాడుతూ ధరల పెంపుదల వల్ల సాధారణంగా కూరలు చేయడానికి ఉపయోగించే మిర్చి, టమాటా పరిమాణాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇతర కూరగాయలతో పాటు, అతను సాధారణంగా ఒక కిలోగ్రాము టమోటా మరియు అర కిలో పచ్చి మిరపకాయలను కొనుగోలు చేస్తాడు. ధరలు పెరిగిన తర్వాత అర కేజీ టమాటా, 250 గ్రాముల మిర్చి కొనుగోలు చేసినట్లు తెలిపారు. రిటైల్ కూరగాయల విక్రయదారుడు శ్రీధర్ మాట్లాడుతూ ధరల పెరుగుదలతో వినియోగదారులు నిరాశ చెందారని మరియు ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. వీరిలో కొందరు టమోటాలకు దూరంగా ఉండగా, చాలా మంది వంటల తయారీలో పచ్చిమిర్చికి బదులుగా కారం పొడిని ఉపయోగిస్తున్నారని తెలిపారు.

## ఈటల కూడా వస్తున్నారా? అవునా.. వస్తే బానే ఉంటుంది: రేణుకాచౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్లో చేరికలపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. అధిష్ఠానం అంగీకరించిన వాళ్లందరూ పార్టీలోకి వస్తారని, ఎవరు పార్టీలోకి వచ్చినా తాను ఆహ్వానిస్తానని చెప్పారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేరితే బాగుంటుందని అన్నారు.

పొంగులేటి రాకను తాను వ్యతిరేకించలేదని చెప్పారు. తాజా భేటీలో తమ మధ్య సీట్ల కేటాయింపు విషయంలో ఎలాంటి చర్చ జరగలేదని, సీట్ల విషయంలో ఆయన ఏ డిమాండ్లు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్లో ఆశించేవారు ఆకాశమంత ఉంటారని, కానీ కొందరికే అవకాశాలు వస్తాయని రేణుకా చౌదరి అన్నారు.

"ఈటల గారు కూడా వస్తున్నారా? అవునా.. అది రూమరా ఇప్పుడు. తర్వాతి చాప్టరా? వస్తే బానే ఉంటుంది. ఇంకెవరు వస్తున్నారు? రాజగోపాల్ రెడ్డా? ఆయన వెళ్లింది ఎప్పుడు?రాజగోపాల్ది ఇంటి వ్యవహారం. ఆయన హృదయం ఎప్పుడూ ఇక్కడే (కాంగ్రెస్)" అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని విమర్శించారు. కాంగ్రెస్లో బీఆర్ఎస్ కోవర్టులు ఉన్నారన్న విమర్శలపై బీజేపీలో కోవర్టులు లేరా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ చాలా బాగుందన్నారు. సౌత్లో బీజేపీ ఆటలు సాగవని, సౌత్ సెంటిమెంట్ మోదీ, అమిత్ షా, నడ్డాలకు అర్థం కాలేదన్నారు. సౌత్ ఇండియాతో చెలగాటం అడొద్దని హెచ్చరించారు.

## త్వరలో డబుల్ ఇంజిన్ సర్కార్ మాయం

- మొదటి పేజి తరువాయి
వారి కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని పోలీసు అధికారులను మమత కోరారు. పంచాయతీ ఎన్నికలకు ముందు, కొంతమంది %దీూఖీ% అధికారులు సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని, ఓటర్లను బెదిరించి, ఓటు వేయవద్దని బలవంతం చేస్తున్నారని తనకు సమాచారం అందిందని చెప్పారు. వారి వ్యూహాలకు భయపడవద్దని, ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేయమని తాను ప్రజలను కోరుతున్నానని అన్నారు. శాంతిభద్రతలు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ఇందులో కేంద్రానికి ఎలాంటి పాత్ర లేదన్నారు.

## మరో ఐదు వందే భారత్ రైళ్లకు జెండా ఊపనున్న ప్రధాని మోదీ

**హైదరాబాద్** :భారత్ లో వందేభారత్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దేశంలో సెమీ హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టే ప్రణాళికలో భాగంగా కేంద్రం వందే భారత్ రైళ్లను నడుపుతోంది. ఇప్పటికే పలు మార్గాల్లో వందే భారత్ రైళ్లకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం చేశారు.

తాజాగా, ఈ నెల 27న మరో 5 వందే భారత్ రైళ్లకు పచ్చజెండా ఊపనున్నారు. ఈ ఐదు రైళ్లు వివిధ మార్గాల్లో నడుస్తాయి. ముంబయి-గోవా, ఇండోర్-భోపాల్, పాట్నా-రాంచీ, జబల్పూర్-రాణి కమ్లాపాటి, బెంగళూరు-హుబ్లీ-ధార్వాడ్ మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీయనున్నాయి.

## భారత సైన్యం, అత్యున్నత విద్యాసంస్థలను టార్గెట్ చేసిన పాకిస్థాన్ హ్యాకర్లు

హైదరాబాద్ :పాకిస్థాన్ హ్యాకర్లు భారత సైన్యం, అత్యున్నత విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నట్టు భారత సైబర్ సెక్యూరిటీ నిపుణులు హెచ్చరించారు. పాకిస్థాన్ కు చెందిన హ్యాకర్ల బృందం ట్రాన్స్ పరెంట్ ట్రైబ్, దాని అనుబంధ సంస్థ సైడ్ కాపీ...ఈ రెండు గ్రూపులు భారత రక్షణ శాఖ, ఐఐటీలు, ఎన్ఐటీలు, బిజినెస్ స్కూళ్ల కంప్యూటర్ వ్యవస్థలపై దాడులు చేసినట్టు గుర్తించారు. పాక్ గూఢచారుల హనీ ట్రాప్ లో చిక్కుకుని డీఆర్డీఓ శాస్త్రవేత్త ఒకరు కీలక సమాచారం లీక్ చేసి అరెస్టయ్యాడు. ఈ అరెస్ట్ తర్వాత హ్యాకింగ్ అంశం వెలుగులోకి వచ్చింది. ట్రాన్స్ పరెంట్ ట్రైబ్ హ్యాకర్ల బృందం 2022 నుంచి భారత్ లోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలపై కన్నేసి దాడులకు పాల్పడుతోందని భారత సైబర్ నిపుణులు వివరించారు. ఈ సైబర్ దాడులు 2023 మొదటి త్రైమాసికంలో మరింత తీవ్రతరం అయ్యాయని తెలిపారు. అయితే పేరెన్నికగన్న ఈ విద్యాసంస్థలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారన్నది తెలియడంలేదని వెల్లడించారు. ఈ విద్యాసంస్థల్లో కొన్ని భారత రక్షణ శాఖతో కొన్ని ప్రాజెక్టుల్లో పాలుపంచుకుంటున్నందునే వీటిని హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయి. భారత సంస్థలపై దాడుల కోసం పాకిస్థానీ హ్యాకర్లు లినక్స్ మాల్వేర్ పోసిడాన్ ను ఉపయోగిస్తున్నట్టు గుర్తించారు. బింజ్ చాట్, చాటికో వంటి కొన్ని చాటింగ్ యాప్స్ ద్వారా గ్రావిటీ ర్యాట్ ట్రోజన్ వంటి ప్రమాదకర వైరస్ లతోనూ హ్యాకర్లు దాడులకు పాల్పడుతున్నారు. ఎక్కడో గుర్తు తెలియని ప్రాంతం నుంచి కమాండ్స్ ఇవ్వడం ద్వారా ఈ గ్రావిటీ ర్యాట్ ట్రోజన్ వైరస్ తో వాట్సాప్ బ్యాకప్ ఫైళ్లను సైతం డిలీట్ చేయవచ్చుట. సాధారణంగా ఈమెయిళ్లు, యూఆర్ఎల్స్ ద్వారా హ్యాకర్లు ప్రమాదకర వైరస్ లను కంప్యూటర్లలో చొప్పిస్తుంటారు. పాకిస్థానీ హ్యాకర్లు ఎప్పటికప్పుడు తమ టెక్నిక్ లను మార్చుతూ సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను ఏమార్చుతున్నట్టు గుర్తించారు. భారత్ నుంచి కీలక సమాచారం సేకరించి పాకిస్థాన్ కు అందజేయడమే ఈ హ్యాకర్ల లక్ష్యం అని భావిస్తున్నారు.

## నడ్డా అడ్డమైన మాటలు మాట్లాడారు..

కేసీఆర్తో పెట్టుకున్న ఏ ఒక్కరూ బాగుపడలేదని మంత్రి కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు. నాగర్కర్నూల్లో నిర్వహించిన సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ను ఎందుకు జైలులో పెడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రోజు హైదరాబాద్లోని ఉప్పల్ స్కైవాక్ టవర్ను ప్రారంభించిన తర్వాత కేటీఆర్ మాట్లాడారు. "జేపీ నడ్డా వచ్చి అడ్డమైన మాటలు మాట్లాడారు. కేసీఆర్ను జైలులో పెడతామని అంటున్నారు. అది ఎందుకో చెప్పాలి. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అందిస్తున్నందుకా? కేసీఆర్ కిట్లు, రెండు పడకల గదుల ఇల్లు ఇస్తున్నందుకా? కేసీఆర్ను ఎందుకు జైలుకు పంపుతావ్?" అని నిలదీశారు. మాట్లాడడానికి ఓ హద్దు అదుపు ఉండాలని హితవు పలికారు. ఈ 23 ఏళ్లలో కేసీఆర్తో పెట్టుకున్న ఏ ఒక్కరూ బాగుపడలేదని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. "ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జాప్యంతో ఎంతో మంది ఉద్యమకారులు చనిపోయారు. దానికి సోనియాగాంధీ కారణం కాదా?" అని ప్రశ్నించారు. అవినీతి గురించి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే పులి శాకాహారం గురించి మాట్లాడినట్లు, హంతకుడు సంతాపం తెలిపినట్లు ఉంటుందని ఎద్దేవా చేశారు. రూ.50 లక్షల నోట్ల కట్టలతో దొరికి జైలుకెళ్లొచ్చిన వ్యక్తి నీతి ముచ్చట్లను మనం వినాలా? అని ప్రశ్నించారు. 9 ఏళ్లలో ఒక్కో పని చేసుకుంటూ హైదరాబాద్, తెలంగాణను అభివృద్ధి చేసుకుంటున్నామని కేటీఆర్ అన్నారు. పేదలను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామని చెప్పారు. ఈ విషయాలను ప్రజలంతా గమనించాలని ఆయన కోరారు.

## తుపాన్ మొదలైంది తెలంగాణలో కాంగ్రెస్ కప్పు కొడుతుంది:

**హైదరాబాద్** :తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ పాల్గొన్నారు. 'అన్నా వస్తున్నా' అంటూ ట్వీట్ చేసిన బండ్ల గణేశ్.. ఈ మేరకు భట్టిని మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం ప్రకటించారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. "తుపాన్ వస్తోంది. ఇప్పటికే కర్ణాటక నుంచి స్టార్ అయింది. తర్వాత తెలంగాణను కొట్టుకుని, ఢిల్లీదాకా వెళ్తుంది. ఢిల్లీలో కూడా జెండా ఎగురవేస్తాం" అని చెప్పారు. తెలంగాణలో 150 రోజుల్లో తమ ప్రభుత్వం వస్తుందని బండ్ల గణేశ్ అన్నారు. "గొప్పలు చెప్పుకోం.. డబ్బాలు కొట్టుకోం.. ప్రకటనలు ఇవ్వం.. సినిమాలు తియ్యం. ప్రజా సేవ చేస్తాం. తక్కువ మాట్లాడుతాం.. ఎక్కువ పని చేస్తాం.. ఎక్కువ మాట్లాడి తక్కువ పని చేసే వాళ్ల పరిపాలన ఇక్కడ చూస్తున్నారు" అని అన్నారు.

భట్టి లాంటి నాయకుడికి మద్దతు తెలపడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తామంతా కలిసి పోరాడతామనీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కప్పు కొడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు ప్రజలందరి సహకారాలు కావాలని అన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, భట్టి నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందన్నారు.

# నవోదయలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిట్లం విద్యార్థి.



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన లోక నీలకంఠ సహన్ 2023-2024 సంవత్సరాని గాను నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశానికి జరిపిన ప్రవేశ పరీక్షలో పిట్లం మండల కేంద్రానికి చెందిన బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థి నీల కంఠి లోక సహన్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెన్స్ సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం నవోదయ ప్రవేశ పరీక్ష కొరకు బ్లూ బెల్స్ పాఠశాల నుండి 36 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో కేవలం ఒకే ఒక విద్యార్థి నీల కంఠి లోక సహన్ ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. పాఠశాల నుండి నవోదయలో ప్రవేశం పొందడంతో పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు .

# అఖిలపక్షం ఆధ్వర్యంలో విలేఖరులతో సమావేశం



**శుభ తెలంగాణ :**చేర్యాల ప్రాంత ప్రజల జోలికొస్తే తరిమి పాతరేస్తారని పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాలలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద చెరువు మత్తడి దగ్గర తరతరాలుగా నడుస్తున్న అంగడి ప్రాంతాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆటలు ఇక సాగవని హెచ్చరించారు. ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి తప్పుడు పత్రాలు సృష్టించి తన కూతురు పేరు మీద రిజిస్ట్రేషన్ చేసిన విషయాన్ని స్వయంగా ఆయన కూతురే చేర్యాల ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పి, మా నాన్న చేస్తున్న తప్పును సరిదిద్దుతున్నా అని చెప్పడం చేర్యాల పట్టణ ప్రజల సమిష్టి విజయంగా భావిస్తున్నా. ఇప్పటికైనా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదరించి ఓట్లేసిన జనగామ నియోజకవర్గ ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ ఆయన పనులన్నీ భూ దందాలు, అక్రమ సంపాదన ధ్యేయంగా ఆయన వ్యవహరిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత ప్రజలు నీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి చేసిన తప్పులు ఒప్పుకొని భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి అన్యాయం, నష్టాలు జరగనివ్వనని మాట ఇవ్వాలని బహిరంగంగా డిమాండ్ చేస్తున్నాం. సస్యశ్యామలమైనటువంటి జనగామ నియోజకవర్గాన్ని కక్షలు, కార్పన్యాలు పెరిగే విధంగా ముతిరెడ్డి రెచ్చగొడుతున్నారు. ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా కాంగ్రెస్ పార్టీ తరుపున మేమంతా అండగా ఉంటాం. ముత్తిరెడ్డి చేసే అరాచకాలను ఎండగట్టి ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్న. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతంలో సుఫారీ హత్యలను ప్రోత్సహిస్తున్నాడు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ లు కొమ్ము నర్సింగరావు, దాసరి కళావతి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కాటం మల్లేషం,మాజీ సర్పంచ్ అవుషేర్ల యాదయ్య,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి చెట్టిపల్లి సత్తిరెడ్డి, అందే బీరయ్య,సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి వెంకట్ మావో,సీపీఐ కార్యదర్శి అందే అశోక్, టీడీపీ మండల ప్రెసిడెంట్ ఒగ్గు రాజు,జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల సిద్ధారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, మోటే శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, మద్దూర్ మండల నాయకులు కామిడి జీవన్ రెడ్డి, మత్స్యశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజె మల్లేషం,రాగుల శ్రీనివాస్ రెడ్డి,రాంసాగర్ సర్పంచ్ రవి,చేర్యాల కాంగ్రెస్ నాయకులు ఖాజా,దాసరి శ్రీకాంత్,బుట్టి యాదగిరి, ఒగ్గు మల్లేషం,తుమ్మ శ్రీనివాస్,బండి సుదర్శన్ ,బక్క ప్రవర్ధన్, గాజుల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఇమాములకు నూతన వస్త్రాలను అందజేసిన నర్సారెడ్డి భూపతి రెడ్డి.



**కొంపల్లి శుభ తెలంగాణ :** బక్రీద్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజిక వర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న మసీదులలో అక్కడి ఇమాములకు సోమవారం నాడు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని నూతన వస్త్రాలను అందజేశారు.ముందుగా మసీదులలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అల్లా దీవెనలు పొందారు.వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పనిచేసి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అఫీషియల్ స్పోక్ పర్సన్ వేణుగోపాల్ యాదవ్.షేక్ ఇబ్రహీం.గోపాల్ రెడ్డి.ఉపేందర్ రెడ్డి.శివకుమార్ గౌడ్.కావలిగోపాల్.రాము.మౌలానా.తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు.



**శుభ తెలంగాణ :**కొంపల్లి మున్సిపాలిటీలో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు గల్లీ గల్లీకి దర్శనం ఇస్తున్నాయి.వీటి అన్నింటిని ఉన్నత మున్సిపాలిటీ భావన నిర్మాణ అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారు.బడానాయకుల అండదండల....? లేక అధికారుల కనుసైగల్ల అనేది చర్చనీయాంశంగా మారింది.కొంపల్లి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి ఎప్పుడు వస్తాడో....? ఎప్పుడూ వేల్తాడో కార్యాలయంలో ఉన్న అధికారులకు కూడా తెలియదు.ఒక్కవేల వచ్చిన కుర్చీకే పరిమితం అవుతూ కింది స్థాయి అధికారులను పర్యవేక్షణకు పంపడం జరుగుతుంది.అక్కడికి వెళ్లేసరికి ఉన్నత ఎమ్మెల్యే పేర్లు లేదా ఎమ్మెల్సీల పేర్లు.బయటి నాయకుల పేర్లు చెబుతూ పబ్బం గడుపుతున్నారు.అక్రమ నిర్మాణాలను అడ్డుకునే అధికారం ఉన్న అధికారి మాత్రం బయటికి రారు.ఈ అక్రమ నిర్మాణం కొంపల్లి మున్సిపాలిటీలోని డోలారి ధోని ముందు నుండి చంద్రారెడ్డి గార్డెన్ వయా భారత్ పెట్రోల్ బంక్ వెళ్లే దారిలో దర్శనం ఇస్తుంది.ఈ నిర్మాణ యజమాని ఉన్నత మున్సిపాలిటీ కార్యాలయంలో వచ్చి అధికారులను కలిసేది లేదు తన బడానాయకుల అండదండలతో ఇష్టానుసారంగం ఈ కమర్షియల్ షట్టర్ను ఎలాంటి అనుమతులు లేకుండా ఈ నిర్మాణం కొనసాగిస్తున్నాడు.ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారా లేక సోషల్ మీడియాలో వార్త కథనాలను జిల్లా కలెక్టర్ స్వీకరిస్తారో చూడాల్సిందే...

# జిల్లాలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతకు, ప్రజలకు చైతన్యం కల్పించిన ప్రకాశం పోలీసులు



**ప్రకాశం జిల్లా శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు విద్యార్థులు మరియు ప్రజలకు మత్తు పదార్ధాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాలు, పట్టణాలు, ముఖ్యమైన వీధులు, రద్దీ ప్రాంతాలు, కళాశాలలు వద్ద డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పని తీరు మందగించే ప్రమాదం ఉందని తెలిపారు.నిషేధిత మత్తుపదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని తెలియచేస్తున్నారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీ కమీషనర్ సార్ ఇది కనిపిస్తుందా.....?

- చక్కటి కళాచిత్రాలకు పార్టీ రంగుల మచ్చలు.
- లక్షల రూపాయల ఖర్చులతో పారిశుధ్య నమూనాలు.
- అధికారులు చూసిచూడనట్టుగా ఎందుకు ఉరుకుంటున్నారో.
- ఈ పోస్టర్లు వేయడానికి ఏమైనా అనుమతులు ఉన్నాయా.......?
- స్వచ్ఛసర్వేక్షన్ లో భాగంగా చక్కటి చిత్రాలకు పోస్టర్లతో మచ్చ.






**కొంపల్లి శుభ తెలంగాణ :** రాష్టం ఏర్పాటు అయ్యాక మున్సిపాలిటీలు ప్రగతి పథకంలో దూసుకుపోతున్నాయి.ఎన్నో అబివృది పనులతో మున్సిపాలిటీలను రాష్టంలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా కొంపల్లి మున్సిపాలిటీ చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ కంకణం కట్టుకున్నారు.ఇప్పటికే పచ్చదనం పరిశుభ్రత తో జాతీయ స్థాయి అవార్డును కొంపల్లి మున్సిపాలిటీ కైవసం చేసుకున్న విషయం అందరికి తెలిసిందే.ఇది ఇలా ఉంటే మున్సిపాలిటీ ఏర్పాటు అయినప్పటి నుండి సుమారు ముగ్గురు కమిషనర్లు మరీనా వారివారి అనుభవాలతో నాయకులకు వెన్నంటు ఉంటూ మున్సిపాలిటీని నడిపిస్తున్నారు.మాజీ కమిషనర్ జి.రఘు ఉన్న సమయంలో కొంపల్లి మున్సిపాలిటీలోని కొంపల్లి బిడ్జి వద్ద ప్రజలకు అవగాహనా కై స్వచ్ సర్వేక్షన్ పారిశుధ్యం పచ్చదనం అనే నినాదంతో చక్కటి కళాకారుచే గోడలకు వన్నె తెచ్చిపెట్టారు.చూడటానికి ఎంతో మధురంగా కనిపించే బొమ్మలపై పార్టీ నాయకుల కన్నుపడింది.బొమ్మలు బభాగా కనబడేసరికి పార్టీ నాయకులకు ఎలా పార్టీ పోస్టర్లు వేయాలని అన్న ఆలోచన ఎలావచ్చిందో అర్థం కావడం లేదు.దీనిపై మున్సిపాలిటీ కమిషనర్ ఒక్కసారి కూడా సందర్శించలేదా అనేదే చర్చనీయాంశంగా మారింది.కళ్ళకు కట్టినట్టుగా ఇంత పెద్ద పోస్టర్ వేస్తుంటే అధికారుల నిర్లక్షానికి నిదర్శనంగా కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి పనితనం అర్థం అవుతుంది.కేవలం కార్యాలయంలో కుర్చికే పరిమితంగా కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు తయారయ్యారు.మున్సిపాలిటీ నుండి లక్షల రూపాయలు చెల్లించి ఆ డబ్బును ఇలా ప్రజాధనానికి గండికొడుతున్న ప్రశ్నించేవారు కరువయ్యారు.మరి ఎప్పటికైనా పోస్టరు వేసిన నాయకుడిని పిలిచి మందలిస్తారో లేక చూస్తూ ఇలానే మున్సిపాలిటీ కమిషనర్ మరియు ఉన్నత అధికారులు చూస్తూ ఉరుకుంటారో వేచి చూడాల్సిందే....?

# మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్



- డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ
- అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ
- మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ

**శుభ తెలంగాణ :**అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీస్ కల్యాణ మండపం నందు పోలీస్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో క్విజ్, నారాయణ, హర్షిణి మరియు %బూచీ% కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలి, డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు పాత్ర తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గార్గ్ మాట్లాడుతూ కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు, మరికొందరు మానసిక ఒత్తిడి, సమస్యలు వలన, విద్యార్థులు, యువత కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడం మొదలు పెడతారని, తుదకు వాటికి బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. డ్రగ్స్ వాడకం వలన శరీరంలో నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, క్రమేపి ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు ఏర్పడి రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించిపోతుందని, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించి, రక్తనాళాలు కుంచించుకుని గుండె అకస్మాత్తుగా ఆగిపోయే పరిస్థితి తలెత్తుతుందని, మెదడు, నరాలు దెబ్బతిని పక్షవాతం వస్తుందని, చివరకు బ్రతికున్న జీవచ్ఛవంలా మారిపోతారని తెలిపారు.




గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా, వాటిని కలిగి ఉన్నా %చీణూా% చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ వలన వాటిని అమ్మిన వ్యాపారులకు మాత్రమే లాభమని, సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్ వాడటం స్టార్ట్ చేయరాదని సూచించారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే పోలీస్ శాఖ నుండి సహాయం చేస్తామని, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, డి-అడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు.

అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం పోలీసులకు అందిస్తే వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని, డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు.

అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. కర్నూల్ రోడ్డు మీదగా మంగమూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, జంక్షన్ వద్ద మానవహారం చేపట్టి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని, డ్రగ్స్ ను దరి చేరనీయమని, డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపించడంలో తమవంతు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ,.ఆవులయ్య, ఒంగోలు ,నారాయణ స్వామి రెడ్డి, ,బి.మరియాదాసు, ఎఆర్ , వెంకటేశ్వరరావు, ,అధికారులు యం.సుధీర్ బాబు, , ట్రైనీ డిఎస్పీ సుబ్రహ్మణ్యం, సిఐలు ఆర్. రాంబాబు, రంగనాథ్, వంశీధర్, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, హరి బాబు, , సిఐలు, ఐటి కోర్ ఎస్సై కె.అజయ్ కుమార్, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి పత్రం అందజేసిన సర్పంచ్



P. Rajasekhar Reddy
Secretary to Chief Minister
Government of Telangana

CHIEF MINISTER'S OFFICE

Lr. No. 5556/CMRF-LOC/2023, Dated: 22-06-2023

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 12. Letter from the Sri Malla Reddy.CH, Hon'ble Min. for Labour & Employment, dt.:21-06-2023

The Hon'ble Chief Minister desires that the treatment of Smt. Saleha Begum, W/o Sri Ghouse Khan, H.No.6-61, OU Colony, Chowdariguda, Ghatkesar, Medchal-Malkajgiri Dist. to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only)(after submitting the bills).

Necessary action may please be taken for providing treatment to the individuals and send the bills after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(P. RAJASEKHAR REDDY)

Copy to:
Sri Malla Reddy.CH,
Hon'ble Min.for Labour & Employment

Copy to:
Smt. Saleha Begum,
W/o Sri Ghouse Khan,
H.No.6-61, OU Colony, Chowdariguda, Ghatkesar, Medchal-Malkajgiri Dist.

**శుభ తెలంగాణ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం లోని చౌదరిగూడ గ్రామంలో ఎల్ ఓ సి పత్రం అందిస్తున్న సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ ఈరోజు చౌదరిగూడ గ్రామ పరిధిలో మన ఓ యూ కాలనీ వాస్తవ్యులు సలేహా బేగం %ఌ/ట% గౌస్ ఖాన్ నిమ్స్ హాస్పిటల్ లో చికిస్తా కోసం బైరు రమాదేవి రాములు గౌడ్ ని కలవడం జరిగింది. వారికి మంత్రివర్యులు చామకుర మల్లారెడ్డితో మాట్లాడి వారికి ఎల్ ఓ సి 2,50,000 రెండు లక్షల యాభై వేల రూపాయలను హాస్పిటల్ కర్చు వారు చూసుకునేందుకు వారికి పత్రం అందిస్తున్న సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ జనరల్ సెక్రటరీ జేమ్స్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు మానవ మనుగడకు వినాశకాలు

## పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్......!

**పల్నాడు జిల్లా శుభ తెలంగాణ :**నేడు(26.06.2023) అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవం. ఈ సందర్భంగా నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల(ఎన్ ఈ సి) లో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్ పోలీస్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు,చట్టపరమైన చర్యలు,శిక్షలు,మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి ఎలా బయటపడాలి,మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు పాత్ర తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొందరు విద్యార్థులు, యువత కొత్త పరిచయాల ద్వారా చెడు వ్యసనాలకు దగ్గరై డ్రగ్స్ సేవించడం మొదలు పెడతారని, తుదకు వాటికి బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాదక ద్రవ్యాలను పూర్తిగా తుది ముట్టించాలి. సమాజంలో ఇవి ఏ రూపంలో కూడా ఉండకూడదు. వీటిని వాడటం వల్ల ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవడంతో పాటు ఆరోగ్య పరంగా, మానసికంగా నాశనమయ్యే అవకాశముంది. (ఎన్ డి పి ఎస్) కేసులను నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు కేసులను త్వరితగతిన ట్రయిల్స్ జరిగి శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నాం. డ్రగ్ పెడలర్స్, ట్రాన్సుపోర్టర్స్ సప్లయర్స్, మరియు కంజ్యూమర్స్ పై పూర్తి నిఘా పెట్టాం. మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావద్దు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి. ఎవరైనా మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరస్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని, జిల్లాలోని విద్యాసంస్థల వద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేసి డ్రగ్స్ అనర్థాలపై చైతన్యం తీసుకొస్తున్నాం. ముమ్మందు కార్యాచరణ ప్రణాళికలతో డ్రగ్స్ కట్టడికి కృషి




చేస్తామని తెలియజేశారు.

గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా, వాటిని కలిగి ఉన్నా (ఎన్ డి పి ఎస్) చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఎట్టిపరిస్థితుల్లో మాదక ద్రవ్యాల జోలికి పోరాదని సూచించారు.యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకుని,గౌరవ ప్రదమైన మరియు విజయవంతమైన జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే పోలీస్ శాఖ నుండి సహాయం చేస్తామని, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, డి-అడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు.

అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గహెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం పోలీసులకు అందిస్తే వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని, డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు లేదా డయల్ 100కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్ ఈ బి ఏ ఇ యస్ చంద్ర శేఖర్ రెడ్డి , ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి శ్రీనివాస్ , (యస్ ఈ బి)(ఎ ఈ యస్) దుర్గా ప్రసాద్ , నరసరావుపేట డీఎస్పీ కె.వి మహేష్ , నరసరావుపేట రూరల్ సీఐ భక్తవత్సల రెడ్డి , ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడప లో ఆనందం:మంత్రి సురేష్



**శుభ తెలంగాణ :**ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టాభివృద్ధిశాఖ మంత్రి ఆదీములపు సురేష్ కొనియాడారు.పుల్లల చెరువు మండలం సుద్దకురవ తాండా గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో , ఏఏ వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై ఎమ్మెల్యే ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ,జెడ్పీ టిసి,మండల కన్వీనర్,సచివాలయం కన్వీనర్,గృహ సారథులు,ఎంపిడిఓ,ఎం ఆర్ ఓ,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు,టీడీపీ భవిష్యత్‌కు గ్యారంటీ మేనిఫెస్టోను రూపొందించటం జరిగింది..

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు




**చిలకలూరిపేట శుభ తెలంగాణ :** చిలకలూరిపేట :నాదేండ్ల మండలంలోని గణపవరం గ్రామంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనీవాసరావు (4వ రోజున ) 3వ వార్డు లో "భవిష్యత్‌కు గ్యారంటీ" కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి టీడీపీ మేని ఫెస్టోలో పొందుపర్చిన పథకాలనుఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ

రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు,టీడీపీ భవిష్యత్‌కు గ్యారంటీ మేనిఫెస్టోను రూపొందించటం జరిగిందని,వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే రాష్ట్ర అభి వృద్ధితోపాటు పేదల బాధలు తీరిపోతాయని . అని అన్నారు, రాష్ట్రం వేరుపడిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేశారు. వైసీపీ వచ్చాక అభివృద్ధి లేకపోగా ఏవర్గంలోను అందరూ ప్రశాంతంగా లేరన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు, 18 నుంచి 58 ఏళ్ల మహిళలకు రూ.1500 ఆర్థిక సాయం, రైతులకు రూ.20వేల సాయం అందజేస్తామని తెలిపారు.టీడీపీ హయాంలో వేసిన రోడ్లు తప్ప వైసీపీ నాలుగే ళ్లలో వేసిన ఒక్క రోడ్డూ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో పుల్లారావు ని గెలిపించి,చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేయాలని గంగా శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బొందాలపాటి కోటి,రామిశెట్టి మధు,మిరియాల వెంకటేశ్వర్లు

మైలా రామాంజనేయులు,నున్న మురళి, సుభాని మేస్త్రి, కొండిబోయిన వెంకటేష్, యాల్లయ్య మేస్త్రి, మన్నెయ్య, గండుచంద్రం, కొలికి కోటి, యండవల్లి రమేష్, నాగండ్ల అచ్చయ్య,, శివరాం పండు ,కందుల అచ్చయ్య స్వాములు,చందు దేవదానం శీలం చంద్రరావు, నాగండ్ల రామారావు,గుంజి చందు ,నరేంద్ర షాజహాన్, శాదిక్, జంపని అనిల్,దుర్గ, భార్గవ్,5వ వార్డు పార్టీ ఇన్‌ఛార్జి షేక్ హుస్సన్ ,

కాకుమాను సాయి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 26వ రోజు "ప్రత్తిపాటి-ఫౌండేషన్" అన్న క్యాంటీన్ సేవలు....!



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి. అన్నం క్యాంటీన్ ద్వారా నిత్యం వందలాది మందికి భోజన వసతి కల్పిస్తున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా 10వ రోజు అన్నదానికి కనపర్రు మాజీ సర్పంచ్, కీర్తిశేషులు నాతాని సత్యనారాయణ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు గారు విరాళం అందించారు. 26వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 530 మందికి భోజన వసతి కల్పించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. సోమవారం అన్న క్యాంటీన్ వద్ద కేబీ రోడ్ మస్తాన్‌వలి, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయ్‌శంకర్ సింగ్, జవ్వాజి బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుడి కుటుంబానికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శ...!



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణంలోని 35వ వార్డు తెదేపా అధ్యక్షుడు అవ్వారు వెంకటశివుడు మాతృమూర్తి వెంకాయమ్మ(100) సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. వెంకాయమ్మ మరణవార్త తెలిసిన వెంటనే 36వ వార్డులోని వెంకటశివుడు నివాసానికి చేరుకుని వెంకాయమ్మ మృతదేహానికి ప్రత్తిపాటి పుల్లారావు , తెదేపా నాయకులు నివాళులర్పించారు. అనంతరం వెంకాయమ్మ కుటుంబసభ్యులను ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. ప్రత్తిపాటి పుల్లారావు గారి వెంట తెదేపా నాయకులు అంబటి సోంబాబు, కరీముల్లా, ఆరే మల్లి, తదితరులు ఉన్నారు.

## వైకాపా ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది: మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.



**శుభ తెలంగాణ :**నరసరావుపేటలో చైతన్యరథ యాత్రలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు

వైకాపా ప్రభుత్వం రైతులను అన్నివిధాల మోసం చేస్తోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్రలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. తొలుత నరసరావుపేటలోని తెదేపా కార్యాలయం నుంచి మార్కెట్ యార్డు వరకు చైతన్యరథ యాత్ర నిర్వహించారు. మార్కెట్ యార్డులో తెదేపా పాలనలో చేసిన అభివృద్ధి పనులపై వైకాపా ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. రైతుల ప్రభుత్వం తెస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక వైకాపా రైతులను, ప్రజలను మోసం చేస్తోందని ప్రత్తిపాటి ఆరోపించారు. తెదేపా ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో నరసరావుపేట మార్కెట్ యార్డులో శీతల గిడ్డంగుల నిర్మాణానికి రూ.6 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు కూడా ప్రారంభించామని ప్రత్తిపాటి తెలిపారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక శీతల గిడ్డంగుల నిర్మాణాలు ఒక్కడుగు కూడా ముందుకు పడలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. శీతల గిడ్డంగుల నిర్మాణం పూర్తయి ఉంటే ఈ ప్రాంత మిరప, శనగ రైతులతో పాటు ఇతరులకు ప్రయోజనకరంగా ఉండేదని అన్నారు. వైకాపా ప్రభుత్వం రైతులను ఏ విధంగా నిర్లక్ష్యం చేస్తోంది ఇది ఒక ఉదాహరణ మాత్రమేనని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. అన్నదాతలు పండించిన పంటలను నిల్వ చేసుకునే అవకాశం లేకుండా చేసిందని ప్రత్తిపాటి తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులను దగా చేసిందని... మోసం చేసిందని ఆరోపించారు. నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లిలో శీతల గిడ్డంగులను పూర్తిచేయలేకపోయాని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో చేతకాని ప్రభుత్వం ఉన్నందునే నిర్మాణాలు పూర్తి చేయలేకపోయిందని అన్నారు. పాలనపై అవగాహన లేని ముఖ్యమంత్రి పనితీరుకు నరసరావుపేట శీతల గిడ్డంగులే ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. అమృత్ పథకం కింద సురక్షిత తాగునీటి సరఫరా కోసం కేంద్ర ప్రభుత్వం రూ.34 కోట్లు మంజూరు చేస్తే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని కూడా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు.

## ఆదిపరాశక్తి పీఠాధిపతి శ్రీ గండి పోచమ్మ అమ్మవారి దేవస్థానం...!

**శ్రీ శ్రీ శ్రీ నిత్యానంద భారతి స్వామిజిని మర్యాద పూర్వకంగా కలసి ఆశీస్సులు తీసుకున్న ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు.....?**

**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోగల గణపవరం గ్రామ పరిధిలో వేంచేసి ఉన్న శ్రీ గండి పోచమ్మ ఆలయానికి విచ్చేసినటువంటి ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు శ్రీశ్రీశ్రీ నిత్యానంద భారత స్వామీజీని కలసి వారు చెప్పిన మాటలు విని కర్మలు బాధలు మనిషి యొక్క ఆలోచనలు దుర్బుద్ధి బ్రతికి ఉండగానే ఉంటాయి పోయిన తర్వాత మీరు ఒకలా ఉన్న నేను ఒకలా ఉన్నా ఏం చేసినా ఈ కర్మలో బాధలో ఇవన్నీ కూడా ఒక క్షోభ అని వివరించారు ఈ యొక్క సనాతన ధర్మాన్ని తండోపతండాలుగా జనాలు రావాలి అన్నదానం జరగాలి అని కాదు అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరూ కూడా తీసుకోవాలి శ్రీశ్రీశ్రీ నిత్యానంద భారతి స్వామి వారు ప్రతి ఒక్కరికి మంచి జరిగిద్ది కానీ చెడు జరగదు అని అన్నారు. గుడి కమిటీ వారు మరియు దాతలు నిర్వహించేవారు ఎవరెవరు ఉన్నారు. గుడి బాగోగులు ఎవరెవరు చూస్తున్నారు .అనేవారు కూడా ఉంటారు అని చెప్పారు. నేను గురు స్థానంలో ఉన్న మీరు సేవ స్థానంలో ఉన్నారు. వారికి వివరణత్మకంగా చెప్పిన శ్రీశ్రీశ్రీ నిత్యానంద భారతి స్వామి వారు స్వామీజీని కలసి ఆశీస్సులు తీసుకున్న ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు మరియు వారితో ఉన్న బృందం అలాగే పెనుగొండ శ్రీనివాసరావు మరియు తదితరులు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## గుడివాడ రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయం పై ఏసీబీ దాడులు..

**చిలకలూరిపేట శుభ తెలంగాణ :** 70వేలు లంచం తీసుకుంటూ, పట్టుబడ్డ రూరల్ సీఐ జయ కుమార్.సిఐ పై ఫిర్యాదు చేసిన ఇమేజ్ డిజిటల్స్ మేనేజర్ కిరణ్. ఏసీబీ అడిషనల్ ఎస్పీ స్నేహిత ఆధ్వర్యంలో జరుగుతున్న తనిఖీలు.



Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com